# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 83 గుంటూరు, బుధవారం 03- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అమిత్‌షాతో మంత్రులు నారా లోకేష్, అనిత భేటీ



**డిసెంబర్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో ఆంధ్రప్రదేశ్ మంత్రులు నారా లోకేష్, అనిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, 'మొంథా' తుఫాను వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంపై మంత్రులు అమిత్‌షాతో నివేదికను పంచుకున్నారు. ఈ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు సుమారు రూ. 6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని నివేదికలో పేర్కొన్నారు. ఈ భేటీ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.



# ఉచిత బస్సు ప్రయాణం...
# మరింత సౌకర్యంగా...

**అమరావతి, డిసెంబర్ 02 క్రైమ్ కౌంటర్ న్యూస్):**ఏపీ మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. 2025 ఆగస్ట్ 15 నుంచి ఈ పథకం అమల్లోకి రాగా.. గుర్తింపు కార్డులు చూపించి మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని పొందుతున్నారు. అయితే ఏపీలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. ఏపీఎస్ఆర్టీసీకి త్వరలోనే వేయి ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తేనుంది. ఈ విషయాన్ని ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విద్యుత్ శాఖపై మంగళవారం రోజు సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీకి త్వరలోనే 1000 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. అలాగే రాష్ట్రంలో 5 వేల ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు చంద్రబాబు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని అధికా రులకు చంద్రబాబు సూచించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించే క్రమంలో భాగంగా.. అవగాహన ఒప్పందాలు చేసుకోవాలని.. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ అంశాలను పరిశీలించాలని సూచించారు. పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేయాలని ఆదేశించారు. మరో ఏడాది పాటు ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వా లని ఆదేశించారు. థర్మల్ పవర్ స్టేషన్లలో ఉత్పత్తి అయ్యే బూడిదను ఇతర అవసరాలకు ఉపయోగించాలని సూచించారు.మరోవైపు స్త్రీ శక్తి పథకాన్ని ఎలక్ట్రిక్ ఏసీ బస్సులలో కూడా అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఇప్పటికే వెల్లడించారు. సిటీ, పల్లెటూర్లకు తిరిగే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. రాష్ట్రానికి త్వరలోనే 1050 విద్యుత్ బస్సులు వస్తాయని.. వాటిని రాష్ట్రంలోని వివిధ డిపోలకు కేటాయిస్తామని ఆర్టీసీ ఎండీ వివరించారు. ప్రయాణికుల సౌకర్యం, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తీసుకువ స్తున్నట్లు చెప్పుకొచ్చారు. వీటిలోనూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా కొనుగోలు చేసే ప్రతి బస్సు కూడా ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.

## స్కూల్ బస్సుకు నిప్పంటించిన క్లీనర్..



**డిసెంబర్ 02 క్రైమ్ కౌంటర్ న్యూస్):**ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. స్కూల్ బస్సుపై క్లీనర్ పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అర్ధవీడు మండలం పాపినేని పల్లిలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది మంగళవారం ఉదయం ఆ స్కూల్ బస్సును నడుపుతున్న డ్రైవర్, క్లీనర్ మధ్య ఏదో విషయమై గొడవ జరిగింది. దీంతో క్లీనర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. పెట్రోల్ తీసుకొచ్చి బస్సుపై వేసి నిప్పంటించాడు. దీంతో బస్సు

2 లో

## పవన్ కళ్యాణ్ దిష్టి కామెంట్స్.



తెలుగు రాజకీయాల్లో ప్రస్తుతం దిష్టి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన దిష్టి కామెంట్లపై తెలంగాణ నేతలు మండిపడుతున్నారు. అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ నేతలు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. పచ్చగా కొబ్బరి చెట్లతో కలకలలాడే కోనసీమకు నర దిష్టి తగిలిందంటూ.. పవన్ కళ్యాణ్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ

2 లో

# ఏపీ రాజకీయాల్లో అరటి కాయ..



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడు ఏ విషయం చర్చనీయాంశమవుతుందో చెప్పడం.. చాలా కష్టం. చిన్న అవకాశం దొరికినా అధికార పార్టీని ఇరుకున పెట్టాలని విపక్షం.. విపక్షానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఎదురు దాడి చేయాలని అధికార పక్షం.. ఎప్పటికప్పుడు కొత్త లెక్కలు, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ.. రాజకీయ చదరంగాన్ని రసవత్తరంగా మారుస్తుంటాయి . అయితే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అరటి కాయ లేదా అరటి పండు.. చాలా హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయం మీద విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికార కూటమి వాగ్బాణాలు, విమర్శలు, ప్రతివిమర్శలు సంధించుకుంటున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సొంత జిల్లాలో పర్యటించారు. పులివెందుల వెళ్లిన వైఎస్ జగన్ అక్కడ అరటి తోటలను పరిశీలించారు. అరటి ధర పతనం గురించి రైతులతో చర్చించారు. తమ హయాంలో అరటికి మంచి గిట్టుబాటు ధర ఉండేదన్న వైఎస్ జగన్.. కూటమి పాలనలో అరటికే కాదు.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో డిమాండ్ లేకపోతే ఇతర రాష్ట్రాలకు రైళ్లల్లో రవాణా చేయించిన ఘనత తమ పార్టీ సొంతమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటి సీఎం చంద్రబాబు అరటి రైతులను అసలు పట్టించుకోవడమే లేదని మండిపడ్డారు.

ఇక సోమవారం రోజున అరటి రైతుల సమస్యపై ఓ ట్వీట్ చేశారు వైఎస్ జగన్..భారతదేశ

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో తెలంగాణలో రగిలిన రాజకీయ మంటలు!



**డిసెంబర్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతు న్నాయి. కోనసీమ జిల్లాకు 'దిష్టి' తగిలిందని ఆయన అన్న మాటలు, తెలంగాణ నేతలకు అసంతృ ప్తిని తెప్పించాయి. ఈ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను ప్రభావితం చేసే అవకా శం ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా, ఈ మాటలు రాజకీయ ఉద్దేశంతోనే చేసినవిగా కొందరు భావిస్తున్నారు, ఇది మరింత చర్చను రేపుతోంది.

తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు పవన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. నేతలు కూడా ఈ విషయంలో బహిరంగంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, ఆయనను సారీ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి మాటలు రాష్ట్రాల మధ్య సామరస్యాన్ని దెబ్బతీస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. మరికొందరు రాజకీ య పరిశీలకులు, పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వెనుక ఎలాంటి రాజకీయ లాభాలు లక్ష్యంగా ఉన్నాయోనని ప్రశ్నిస్తున్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం గురించి వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఇది ఆంధ్రప్రదేశ్‌లోని సమస్యలను హైలైట్ చేయడానికి చేసిన ప్రయత్నమని అంటున్నారు, కానీ తెలంగాణను అనవసరంగా లాగడం సరికాదని వాదిస్తున్నారు. ఆయన మాటలు మరింత ఆలోచనతో ఉండాల్సిందని, రాజకీయ నేతలు జాగ్రత్తగా మాట్లాడాలని సలహా ఇస్తున్నారు. ఈ వివాదం రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి పవన్ కళ్యాణ్ సారీ చెబుతారా లేదా అనే విషయంపైనే ఉంది. ఈ వివాదం మరింత పెరిగితే రాజకీయంగా ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో చూడాలి. పవన్ తన వ్యాఖ్యలను ఉపసంహరిం చుకుంటారా లేదా డిఫెండ్ చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణ నేతల డిమాండ్‌కు ఆయన స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి, ఇది మరిన్ని చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.

# రాజ్‌భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్..

**డిసెంబర్ 02 (నమస్తే హైదరాబాద్) :**కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. ముఖ్యంగా.. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక వైభవాన్ని తెలపడంతోపాటు.. నైతికమైనది అని గుర్తుచేసేలా.. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తోంది.. అంతేకాకుండా.. భారత ప్రజాస్వామ్యం అధికారం కంటే బాధ్యతను, హెూదా కంటే సేవను ఎంచుకుంటోంది..

2 లో



# పవన్ కళ్యాణ్ ఏ హోదాలో ఆ మాటలు అన్నారు.. పేర్ని నాని

ప్రస్తావన తేవటంతో.. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీంతో తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు. క్షమాపణలు చెప్పకపోతే పవన్ కళ్యాణ్ సినిమాలు కూడా ఆడనివ్వబోమని సాక్షాత్తూ తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించటం రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మాజీ మంత్రి పేర్ని నాని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించారు. ఆయన డిప్యూటీ సీఎం హోదాలో మాట్లాడారా లేక.. మాంత్రికుడిలా మాట్లాడారా అంటూ విమర్శలు గుప్పించారు. "పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో అన్నారా లేక క్షుద్ర పూజలు చేసే మాంత్రికుడి హోదాలో ఆ మాటలు అన్నారా. డిప్యూటీ సీఎం అయితే గనుక.. శాస్త్రవేత్తలను పిలిపించి కొబ్బరి చెట్లకు వచ్చిన వ్యాధి గురించి పరిశోధన చేయించి.. విరుగుడుకు మందు కనుక్కొని వాటిని బతికించాలి. అలా కాకుండా మాంత్రికుడిలాగా వారి దిష్టి తగిలింది.. వీరి దిష్టి తగిలింది అనడం ఏమిటి? నిజంగా దిష్టి తగిలేటట్లు అయితే జనం సొమ్ముతో విమానాలు ఎక్కి తిరుగుతున్న మీరు ముగ్గురు ( చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్) పడిపోవాలి కానీ.. కొబ్బరి చెట్లు ఎందుకు పడిపోతాయి?. తెలంగాణ ఏపీతో పోటీపడి వరి, ఉద్యానవన పంటలు పండిస్తోంది. మిగతా రాష్ట్రాలు కూడా ఇలాగే ఉన్నాయి. ఇంత టెక్నాలజీ మారిపోయిన తర్వాత కూడా పరిపాలన చేతగాక.. చేతబడులు, మంత్రాలు అని మాట్లాడటం ఏమిటి?" అని పేర్ని నాని విమర్శలు గుప్పించారు. మరోవైపు వైఎస్ జగన్ విమాన ఖర్చులపై కూటమి నేతలు చేస్తున్న విమర్శలకు పేర్ని నాని కౌంటర్ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ విమానాల్లో తిరిగేందుకు వారానికి 20 లక్షల వరకూ ఖర్చు అవుతోందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఆ డబ్బులు ఎవరు కడుతున్నారని ప్రశ్నించారు. ప్రజల సొమ్ము వాడకుండా నారా లోకేష్, పవన్ కళ్యాణ్ విమానాల్లో తిరుగుతున్నారని అంటున్నారని.. వారిని ఇన్నిసార్లు విమానాల్లో తిప్పుతోంది ఎవరో చెప్పాలని పేర్ని నాని ప్రశ్నించారు. దమ్ముంటే నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తమ అకౌంట్ కాపీలను బయటపెట్టాలని మాజీ మంత్రి పేర్ని నాని ఛాలెంజ్ చేశారు. మరోవైపు అమరావతి రెండో దశ భూసమీకరణపైనా పేర్నినాని విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు అమరావతి రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు.

## ఏపీ రాజకీయాల్లో అరటి కాయ..

ప్రజలరా.. ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ వైపు చూడండి.. ఇక్కడ ఒక కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలు మాత్రమే! ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతులు పడుతున్న కష్టాలు ఇవి. అగ్గిపెట్టెకన్నా, బిస్కెట్ కన్నా చవకగా ఇక్కడ అరటి పండ్లు దొరుకుతున్నాయి. అరటి మాత్రమే కాదు ఉల్లి నుంచి టమోటాల వరకూ.. ఇలా ఏ పంటకూ ఏపీలో గిట్టుబాటు ధర లేదంటూ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రైతులు కష్టాలలో ఉంటే ఉచిత పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు. పెట్టుబడి సాయం వంటివేవీ లేవని విమర్శించారు. తమ పాలనలో టన్ను అరటి రూ.25000 ఉండేదన్న జగన్.. ఇప్పుడా పరిస్థితి లేదంటూ విమర్శలు చేశారు.అయితే ఏపీలో కిలో అరటి పండ్లు కేవలం 50 పైసలు మాత్రమేనంటూ వైఎస్ జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించింది. కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకు మాత్రమే అంటూ వైఎస్ జగన్ చెప్పడం పూర్తిగా సత్యదూరమని ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం తెలిపింది. అక్టోబర్ నెలలో ఈ సీజన్ ప్రారంభం కాగానే అరటి టన్ను రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకూ అమ్ముడైందని.. నవంబరు నెల మొదటి వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు రూ.7 వేలు, బీ గ్రేడ్ రూ.4 వేలు, సీ గ్రేడ్ రూ.3వేలకు అమ్ముడైనట్లు తెలిపింది. నవంబర్ నెల నాలుగో వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు టన్ను రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెరిగాయని.. బీ గ్రేడు రూ.6 వేల నుంచి రూ 8 వేలకు, సీ గ్రేడు రూ. 4 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముడైనట్లు తెలిపింది.

అనంతపురం, సత్యసాయి , కడప, నంద్యాల జిల్లాల్లో 34,000 హెక్టార్లలో అరటి పంట సాగవుతోందని తెలిపింది. కడప, అనంతపురం జిల్లాల నుంచి 700 మెట్రిక్ టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి తరలించి.. అక్కడ విక్రయించినట్లు తెలిపింది. గత వారం రోజులుగా అరటి మెట్రిక్ టన్నుకు రూ 2 వేల నుంచి రూ.4 వేలు పెరిగిందని.. అరటి రైతులకు రవాణా రాయితీ ఇవ్వాల్సిందిగా భారతీయ రైల్వేను కూడా కోరామని వెల్లడించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధర మరింత పెరిగే అవకాశం ఉందన్న ఏపీ ప్రభుత్వం.. రైతులను నిరాశకు గురిచేసేలా ప్రకటనలు చేయడం సరికాదని సూచించింది.

## స్కూల్ బస్సుకు నిప్పంటించిన క్లీనర్..

మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయింది. అప్పటికింకా పిల్లలెవరూ బస్సు ఎక్కకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందిఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ నభికి మంటలు అంటుకుని స్వల్పంగా గాయాలయ్యాయి. అతడిని స్థానికులు వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన క్లీనర్ గోపాల్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## కేసీ కెనాల్ ఈఈని సస్పెండ్ చేయాలి

నంద్యాల రూరల్, డిసెంబరు 2: కేసీ కేనాల్ ఈఈ, తెలుగుగంగ ఇన్‌చార్జి ఎస్‌ఈ ప్రతాపను సస్పెండ్ చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన నీటి పారుదల సలహా మండలి సమావేశంలో అధికారులు వ్యవహరించిన తీరుపై ఆమె మండిపడ్డారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కేసీ కెనాల్, తెలుగుగంగ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు రబీలో నీరు ఇవ్వమని చెప్పడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈఈ ప్రతాపకు నీటి పారుదలపై అవగాహన లేకపోవడం చాలా బాధగా ఉందన్నారు. నీరు తగినంత ఉన్నప్పటికీ ఆళ్లగడ్డపై కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం నుంచి నీరు ఇవ్వడానికి ఈఈ ప్రతాప్ సీఎం నుంచి అనుమతి రావాలని చెప్పడం రైతులను రెచ్చగొట్టడమేనని ఆవేదన వ్యక్తంచేశారు. . అధికారుల తీరుపై ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేశ్, ఇరిగేషన్ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో రాంభూపాల్ రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ కుమార్‌రెడ్డి, ఆళ్లగడ్డ తెలుగు గంగ, కేసీ కెనాల్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్..

అనేలా.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. అందులో భాగంగా.. గవర్నర్‌ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్ పేర్లను ఇకపై లోక్ భవన్‌గా పిలవనున్నారు.. 'ప్రజా సేవ' అనే ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా ఈ మార్పు చేయాలని కేంద్రం నిర్ణయించుకుంది.. దీనికి అనుగుణంగా.. కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన చేసింది.. దేశవ్యాప్తంగా గవర్నర్ల అధికారిక నివాసం, కార్యాలయ భవనంగా ఉన్న 'రాజ్ భవన్' పేరును 'లోక్ భవన్'గా మార్పు చేస్తున్నట్లు ఈ నెల 25వ తేదీన జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది.. దేశంలో ఎక్కడా 'రాజ్ భవన్' అనే పదం అధికారికంగా ఉపయోగించరాదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. రాజ్యాంగంలో గవర్నర్ పదవి రాజన్యతకు ప్రతీక కాదని, ప్రజల ప్రతినిధిగా పనిచేసే వ్యవస్థ అనే ఉద్దేశంతో 'లోక్ భవన్' అంటే.. ప్రజల భవనం గా కొత్త పేరును ఎంచుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయ. ఈ మార్పు ద్వారా రాజ్యాంగ గణతంత్ర విలువలను మరింత బలపరుస్తున్నట్లు పేర్కొంటున్నారు..అయితే.. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారతదేశ ప్రభుత్వ సంస్థలు నిశ్శబ్దంగా.. లోతైన మార్పునకు గురవుతున్నాయి. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక .. నైతికమైనది.. అంటూ మోదీ ప్రభుత్వం గుర్తుచేస్తోంది..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో, పాలనా స్థలాలు కర్తవ్యం %-% పారదర్శకతను ప్రతిబింబించేలా పునర్నిర్మించబడ్డాయి. ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఇప్పుడు ఒక సాధారణ ఆలోచనను సూచిస్తుంది.. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికి ఉంది.. అనేలా ప్రతి నిర్ణయం ప్రతిబింబిస్తోంది.

అంతకుముందు రాజ్ పథ్ .. కర్తవ్య మార్గంగా మారింది. ఒక మైలురాయి వీధి ఇప్పుడు ఒక సందేశాన్ని కలిగి ఉంది. అధికారం ఒక హక్కు కాదు. ఇది ఒక విధి. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తామని ప్రధాని మోదీ చెప్పిన విధంగా.. ఇండియా గేట్ వద్ద ఉన్న నేతాజీ విగ్రహం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఉన్న మార్గాన్ని కర్తవ్యపథ్‌గా నామకరణం చేశారు.

మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి అధికారిక నివాసాన్ని 2016లో సెవెన్ రేస్ కోర్స్ నుంచి లోక్ కళ్యాణ్ మార్గ్ గా పేరు మార్చారు.. ఇది ప్రత్యేకతను కాదు, సంక్షేమాన్ని తెలియజేసే పేరు. ఎన్నికైన ప్రతి ప్రభుత్వానికి ముందున్న పనికి గుర్తుగా అభిప్రాయపడ్డారు.ప్రధాని కార్యాలయాన్ని సేవా తీర్థ్ అని నామకరణం చేశారు. సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా %-% జాతీయ ప్రాధాన్యతలు రూపుదిద్దుకునేలా కార్యాలయాన్ని రూపొందించారు..లకేంద్ర సచివాలయానికి కర్తవ్య భవన్ అని పేరు పెట్టారు. ప్రజా సేవ అనేది ఒక నిబద్ధత అనే ఆలోచన చుట్టూ నిర్మించబడిన విశాలమైన పరిపాలనా కేంద్రం..ఈ మార్పులు లోతైన సైద్ధాంతిక పరివర్తనను సూచిస్తాయి. భారత ప్రజాస్వామ్యం అధికారం కంటే బాధ్యతను, హోదా కంటే సేవను ఎంచుకుంటోంది. పేర్లలో మార్పు కూడా మనస్తత్వంలో, ఆలోచనల్లో మార్పును సూచిస్తుందని.. పేర్కొంటున్నారు. నేడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. సేవ, కర్తవ్యం, పౌరులే ముందు పాలన అనే భాషను, ఆలోచనలను రేకెత్తించేలా.. గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్ పేర్లను లోక్ భవన్‌గా మార్చింది..

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

### ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::కె రాఘవ తిరుపతి, డిసెంబర్ 02:** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చున్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేదు, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

డి ఐ పి ఆర్ ఓ, తిరుపతి.

## రాజధానిలో రెండో విడత భూ సమీకరణకు ఆదేశాలు జారీ

అమరావతి, డిసెంబర్ 02: రాజధాని అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అభివృద్ధి కోసం రెండో విడత భూ సమీకరణ చేపట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతించింది. అందుకు సంబంధించిన ఆదేశాలను మంగళవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ జారీ చేశారు. ఏడు గ్రామాల్లో మొత్తం 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏకు అప్పగిస్తున్నట్లు ఆ ఆదేశాల్లో స్పష్టం చేశారు.పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో.. వైకుంఠపురంలో 1,965 ఎకరాలు,పెదమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాలు పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమితోపాటు కర్లపూడి, లేమల్లే 2,603 ఎకరాలు పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమి సమీకరించనుంది.

ఇక గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో.. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా, 4.72 అసైన్డ్ భూమి.. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ భూమి.. పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేపట్టాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 7 గ్రామాల్లో కలిపి 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించాలని సీఆర్ డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూ సమీకరణలో 3828.30 ఎకరాలు ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం






**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి::కె రాఘవడిసెంబర్ 02,2025**తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.తిరుపతి డీఆర్సీ సమావేశానికి విచ్చేసిన మంత్రిని ఎమ్మెల్యే ఆదిమూలం కలుసుకొని శాలువ కప్పి, ఘనంగా సత్కరించారు.అనంతరం రోడ్లు మరియు భవనాలు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఎమ్మెల్యే ఆదిమూలం కలుసుకొని నియోజకవర్గంలో రోడ్లు దుస్థితిని వివరించి బాగు చేయాలని కోరారు. తన వినతులకు ఈఈ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు చెంచులకు అందుతున్నాయా..

### సమీక్షించిన ఎంపీడీవో సుగుణ.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,దుర్గి మండల పరిధిలోని రాజానగర్ లో చెంచులతో సమావేశం నిర్వహించారు. చెంచులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలు,జీవనభృ తి కోసం నిత్యవసర వస్తువులు,యన్.ఆర్ జి.ఎస్ పనులు,పెన్షన్స్, సంక్షేమ పథకాలు, సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారికి ఉన్న సమస్యలను తెలిపారు.మీ సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి పంపిస్తామన్నారు. ఐటీడీఏ చెంచు ప్రాజెక్టులో ఎన్ని మహిళా గ్రూపులు ఉన్నాయి.క్రమం తప్పకుండా నెల నెల పొదుపు చేసుకుంటున్నారా, లోన్లు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పొదుపు చేసుకోవాలి, కుటుంబ ఆర్థిక స్థితిగతులను చక్క పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో శివప్రసాద్,మాజీ సర్పంచ్ షేక్ వలి,చెంచులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి బెల్లంకొండ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** శరవేగంగా జరుగుతున్న అమరావతి - బెల్లంకొండ రోడ్డు పనులను పరిశీలించారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . స్థానిక నాయకులతో కలిసి ధరణి కోట - మల్లాది గ్రామాల మధ్య రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్డును కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేసి రోడ్డును పూర్తి చేస్తుందని చెప్పారు . ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో పెదకూరపాడు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కృషి కృషి చేస్తామన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సుశీల కు నివాళి అర్పించిన ఏటుకూరి బ్రహ్మయ్య




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు గ్రామములో రేపూడి పాపయ్య సతీమణి సుశీల మృతి చెందెన విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తిమల్ల రమేష్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అండర్ ప్రసాదు మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రాంగోపాల రావు గల్లా బాబురావు మద్దినేని సత్యం మల్లెల నరసయ్య కొల్లి వెంకటరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు జంగాల వరప్రసాద్ తాళ్లూరి రమేష్ జంగాల కమలేష్ మరియు నాయకులు భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు

## దళిత ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని ఈవో పై చర్యలు తీసుకోవాలి- ఐడిజెఎన్ అధ్యక్షుడు డి కిరణ్.



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ డిసెంబర్ 02,2025** సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సురుటుపల్లి దేవస్థానం ఈవో సత్యవేడు దళిత ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని కారణంగా ఆమెపై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఐడిజెఎన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధి సత్యవేడు శాసనసభ్యులైన కోనేటి ఆదిమూలం ఎన్నికల్లో గెలిచినప్పటికీ సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజకీయ కారణాలతో ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులు బాధ్యతలను అధికారులు గౌరవించాలని సూచించారు సత్యవేడు నియోజకవర్గంలో అధికార పార్టీలో ఉన్న వర్గ పోరాటాలలో అధికారులు అగ్రకులస్థులైన ఒక వర్గానికి కొమ్ముగాస్తు ఎన్నికల్లో గెలిచినటువంటి ఎమ్మెల్యేను అవమానించడం దారుణం అన్నారు. ఎస్సీ నియోజకవర్గాల్లో దళిత ఎమ్మెల్యే లకు అన్యాయం జరిగితే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అధికారులకు గుర్తు చేసుకోవాలని ఐ డి జే ఎన్ అధ్యక్షుడు హెచ్చరించారు. దేవస్థానం ఈఓ ఎమ్మెల్యే పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జిల్లాతిరుపతి జిల్లా ఐడిజెఎన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ కలగజేసుకుని ఈ విషయంపై ఉన్నత అధికారులు, దేవదాయ శాఖ మంత్రి జోక్యం చేసుకొని ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఐడిజెఎన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## తిరువట్యం గ్రామ పంచాయతీ వరుణుడు కరుణిస్తే పంచాయతీ ప్రజలు నరక యాతన





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ డిసెంబర్ 02,2025** మండల కేంద్రం నారాయణవనం నుండి ఒక కిలోమీటరు దూరం ఉన్నది నారాయణవనం పది అడుగులు పెడితే అరుణనది ఉన్నది వర్షం పడితే మూలకోన పుత్తూరు మరియు తిరువట్యం అడవి నీళ్లు మొత్తం అరుణానది లో ప్రవహించడం అనవయతి కానీ తిరువట్యం ప్రజలకు మాత్రం నరకం 35 సంత్సరాల కు ముందు స్వర్గీయ రెడ్డి వారి రాజమన్నారు రెడ్డి గారి పుణ్యమా అని బ్రిడ్జి కట్టడం జరిగింది అది నది ప్రవాహం వల్ల 15 సంస్త్రాలకు ముందు బ్రిడ్జి మధ్య లో కోతకు గురైంది దీనిని ఎవరికీ చెప్పిన పట్టించు కొని నాధుడే లేరు అరుణానది పారితే తిరువట్యం ప్రజలు 2024 వ సంస్త్రం కురిసిన వర్షానికి 5 రోజులు ప్రజలకి వేరేమార్గం లేక వ్యాధి గ్రాస్తులు గర్భిణీ శ్త్రీ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించారు ఇందులో తిరువట్యం %హ్% కాలనీ 45 ఇండ్లు విలేజ్ 100 ఇండ్లు సీస్ కాలనీ 150 ఇండ్లు ఉన్నది

తుపాన్ వస్తే తిరువట్యం ప్రజలకు

మండల అధికారులు పోలీస్ వారు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు వేసే శిక్ష వాగు పారితే %ఎ=ా% లు పోలీస్ వారు కాపలఉండి ప్రజలను అప్రమత్తం చేస్తూంటారు ఇది నిజామా కదా దయచేసి మా వేదనను జిల్లా కలెక్టర్ గారికి మరియు ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు చేరే వరకు పత్రిక రీపోటర్లు తిరువట్యం ప్రజల సమస్య ను న్యూస్ పేపర్ లో ప్రచురణ చేసి తిరువట్యం ప్రజలకు పుణ్య చేచినవారు అవుతారు

## నిపుణ్ భారత్ జాతీయస్థాయిలో విద్యా శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమం






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిపున్ భారత్ లో భాగంగా జి ఎఫ్ ఎల్ ఎన్ (గ్యారెంటీ ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి)విధానంతో 3-9 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులకు ఈ బి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఉపాధ్యాయులకు శిక్షణ , డెవలపింగ్ లెర్నింగ్ మెటీరియల్, స్ట్రెంత్నింగ్ ఆఫ్ ది ఎడ్యుకేషన్ సిస్టం ప్రతి విద్యార్థి చదవటం ,రాయటం వచ్చి ఉండాలి జిల్లా విద్యాశాఖ అధికారిని పల్నాడు వారి ఉత్తర్వుల మేరకు పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి .టి సత్యనారాయణ ఎంపీపీ ఎస్ (ఎల్ ఈ) పాఠశాలను సందర్శించి మండలంలోని ప్రతి ప్రైమరీ పాఠశాలలోని 1 నుండి 5 తరగతిల వరకు జి ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన లీప్ యాప్ నందు స్టూడెంట్ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించటం జరుగుతుంది అని తెలియజేశారు. వారంలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని తెలియజేశారు. ఎన్యుమునేటర్స్ గా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ వి.శివ శ్రీమతి.జి .జ్యోతి,డైట్ కళాశాల స్టూడెంట్స్ కె.దీపిక, టి .లీల పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంగుటూరు శ్రీనివాసరావు , శ్రీమతి ఎం. కోటేశ్వరి ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## 2027 జులై నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమన్న మంత్రి

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సాగునీటి రంగం పూర్తిగా ధ్వంసమైందని, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దానిని తిరిగి ప్రగతి పథంలోకి తెస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో ప్రాజెక్టులన్నీ నిర్వీర్యమై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. 2014-19 మధ్య చేపట్టిన పనులను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారని నిమ్మల దుయ్యబట్టారు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల, గుండ్లకమ్మ వంటి ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఫలితంగా ప్రతి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో సాగు దిగుబడి తగ్గి రైతులు వలసబాట పట్టారని అన్నారు.గోదావరి పుష్కరాలు జరిగే 2027 జులై నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఏడాదిలోనే రూ.1,900 కోట్లు అందించామని, 2026 నాటికి పునరావాస కాలనీలు పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా రూ.3,870 కోట్లతో ఏడాదిలో హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. దెబ్బతిన్న శ్రీశైలం, ధవళేశ్వరం ప్రాజెక్టుల మరమ్మతులకు ఇప్పటికే నిధులు విడుదల చేశామని వివరించారు.కృష్ణా జలాల పంపిణీపై ప్రస్తుతం చర్చ జరగడానికి జగన్ అసమర్థ పాలనే కారణమని నిమ్మల ఆరోపించారు. 2020 అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ కొత్త ప్రతిపాదనలు తెచ్చినప్పుడు జగన్ మౌనంగా ఉండి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కుల కోసం బలమైన వాదన వినిపిస్తోందని తెలిపారు. చంద్రబాబుపై ఉన్నవన్నీ ఆధారాలు లేని కేసులని, అందుకే కోర్టులు వాటిని కొట్టివేస్తున్నాయని అన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పారీ ఫేక్ ప్రచారానికి ఏపీ ఫ్యాక్ట్ చెక్ బిగ్ ఝలక్!


ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్లను పూర్తిగా రద్దు చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ తప్పుడు ప్రచారం ప్రజల్లో భయాందోళన కలిగించడంతో, రాష్ట్ర ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ టీమ్ వెంటనే స్పందించి అధికారిక స్పష్టత ఇచ్చింది. పింఛన్లు కొనసాగుతున్నాయని, ఎటువంటి కోతా లేదని స్పష్టం చేసింది.

తాజాగా ఈ నెలలోనే 8,000 మంది కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేసినట్లు ఫ్యాక్ట్ చెక్ టీమ్ వెల్లడించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడేళ్లలో గత 18 నెలల్లోనే సామాజిక పింఛన్ల కోసం రూ.50,763 కోట్ల భారీ మొత్తాన్ని ఖర్చు చేసినట్లు తెలిపింది. ఇది పింఛన్ల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొంది.

డిసెంబర్ నెలలోనే 63.25 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,739 కోట్లను సకాలంలో అందజేసినట్లు అధికారులు వివరించారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి అంతరాయం లేదని, గతంతో పోలిస్తే మరింత పకడ్బందీగా అమలు జరుగుతోందని ఫ్యాక్ట్ చెక్ టీమ్ డేటాతో సహా నిరూపించింది.

తప్పుడు సమాచారం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను అరికట్టాలంటూ ఫ్యాక్ట్ చెక్ టీమ్ హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి ఫేక్ న్యూస్‌లు సమాజంలో గందరగోళం సృష్టిస్తాయని, నిజాలు తెలుసుకోవడానికి అధికారిక మూలాలనే నమ్మాలని ప్రజలకు సూచించింది.

# సినిమా



## బాలీవుడ్‌లో హద్దుల్లేవ్..

చాలామంది హీరోయిన్లు దక్షిణాదిన మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత బాలీవుడ్?లో అవకాశాలు దక్కించుకుంటున్నారు. శ్రీదేవి, తాప్సీ, రకుల్?, పూజా హెగ్డే.. ఇలా చాలామంది హీరోయిన్లు దక్షిణాదిన స్టార్?డమ్? తెచ్చుకున్నాక తమ కెరీర్‌ను విస్తరించుకోవడానికి బాలీవుడ్ వైపు వెళ్లినవాళ్లే.

కానీ, ఈ మలుపు వెనుక దాగి ఉన్న సవాళ్లు, అవకాశాలు ఏమిటి? దక్షిణ చిత్రాల్లో 'హద్దులు' ఉంటాయని, బాలీవుడ్‌లో అవి లేవని ఓ స్టార్? హీరోయిన్? ఓపెన్?గా కామెంట్? చేసింది. తెలుగు, తమిళ్, మలయాళం ఇండస్ట్రీలలో మంచి గుర్తింపు తెచ్చుకుని, ఇప్పుడు హిందీ సినిమాల్లోకి ప్రవేశిస్తున్న ఆ హీరోయిన్? చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్?గా మారాయి. ఇంతకీ ఎవరా హీరోయిన్?? .

దక్షిణాది సినీపరిశ్రమపై వ్యాఖ్యలు చేసింది ఎవరో కాదు 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్?లో ఎంట్రీ ఇచ్చిన రాశీకన్నా. మొదటి సినిమాకే మంచి పేరుతెచ్చుకున్న రాశీ వరుస అవకాశాలతో తెలుగుతోపాటు తమిళం, మలయాళంలోనూ రాణిస్తోంది. ఇటీవల తెలుగులో 'తెలుసు కదా' సినిమాలో నటించిన రాశీ, అనేక కమర్షియల్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు పొందింది. కానీ, ఇటీవల రాశీకి సౌత్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయని, దాంతో బాలీవుడ్ పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.తాజాగా సౌత్? సినిమా గురించి మాట్లాడుతూ 'దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది సినిమాల్లో హద్దులు లేవు. సౌత్‌లో అనేక కమర్షియల్ చిత్రాల్లో నటించినప్పటికీ ఇప్పుడు హిందీలో ప్రవేశించేందుకు ఇదే సరైన తరుణం. కథ డిమాండ్ మేరకు అనేక అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి,' అని రాశీ కన్నా తన అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేసింది. ఆమె మాటల్లో, సౌత్ సినిమాలు కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు పరిమితమవుతాయి.అక్కడ పాత్రలు, కథలు కొన్ని 'హద్దుల'లోనే ఆగిపోతాయి. 'ముఖ్యంగా దక్షిణాదిలో కమర్షియల్ చిత్రాల్లో నటించడం ఇష్టమే అయినప్పటికీ ఇక్కడ నాకంటూ కొన్ని హద్దులున్నాయి. నటిగా ఈ హద్దులను దాటి నా ప్రతిభను నిరూపించుకుని, నాకంటూ ఓ గుర్తింపు సొంతం చేసుకోవాల్సి ఉంది,' అంటూ రెండు పరిశ్రమల మధ్య తేడా ఏంటో స్పష్టంగా చెప్పుకొచ్చింది.

రాశీ ఖన్నా ప్రస్తుతం పవర్?స్టార్? పవన్?కల్యాణ్?, డైరెక్టర్? హరీశ్? శంకర్? కాంబినేషన్లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, ఒక తమిళ చిత్రం, రెండు హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. రాశీ కన్నా మాటలు దక్షిణాది సినిమా పరిశ్రమకు ఓ మంచి మెసేజ్‌గా మారనున్నాయి. కమర్షియల్ సినిమాలు ఆకర్షణగా ఉన్నా, నటులు తమ ప్రతిభను పూర్తిగా ప్రదర్శించుకోవాలంటే 'హద్దులు' దాటాల్సిందే!





## ఈ ఎండిన పండ్లు రోజూ తింటే..

ప్రూన్స్ తింటే మలబద్ధకం తగ్గుతుంది. ఇది పేగు ఆరోగ్యానికి మంచిది. పాలీఫెనల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర తక్కువ అవుతుంది. డయాబెటీస్ వారికి కూడా మంచిది. ప్రూన్స్‌లో విటమిన్ కే, బోరాన్, పొటాషియం ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం, జీర్ణ ఆరోగ్యం కూడా.

ప్రూనే.. అంటే ఎండిన ప్లమ్ పండ్లు. ఇవి తినడానికి తియ్యగా, రుచిగా ఉంటాయి. ప్రూన్స్‌లో ఫైబర్, విటమిన్ %ఎ%, విటమిన్ %కా%, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి ప్రూనే అద్భుతంగా తోడ్పడుతుంది. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది.

ప్రూనేలో కాల్షియం, పొటాషియం వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండటానికి తోడ్పడతాయి. ప్రూనేలో ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్ చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.ప్రూనే తినడం వల్ల రక్తం వేగంగా పునరుత్పత్తి అవుతుంది. కొత్త రక్తం ఆక్సిజన్‌ను బాగా ప్రసరింపజేస్తుంది. రక్త ప్రసరణ పెరగడం అలసటను నివారిస్తుంది. శక్తిని పెంచుతుంది. ఖర్జూరా కంటే ప్రూనేలో కొంచెం ఎక్కువ ఇనుము ఉంటుంది.

ఈ ప్రూనే పండ్లు పండ్లు సహజ చక్కెరలతో సమృద్ధిగా ఉంటాయి. ఆరోగ్యకరమైన కేలరీలను కలిగి ఉంటాయి. అవి విటమిన్ %ఖ%, విటమిన్ %దీ%6, నియాసిన్, రిబోఫ్లేవిన్ లకు కూడా మంచి మూలం. మీరు తీవ్రమైన అలసటతో బాధపడుతుంటే, ఈ పండ్లు తినటం వల్ల మీ అలసట కొద్ది సమయంలోనే మాయమవుతుంది. ఇంకా మలబద్ధకం, మూత్ర సంబంధిత వ్యాధులను కూడా దూరం చేస్తుంది.



## చియా సీడ్స్ ఆరోగ్యానికి మంచివని అతిగా తింటున్నారా..

చియా సీడ్స్ ఇప్పుడు సూపర్‌ఫుడ్ స్టార్‌లా మారాయి. సోషల్? మీడియాలో చూసి చియా సీడ్స్? తింటే ఆరోగ్యానికి మంచిదని, తమ అభిమాన నటులు సూచిస్తున్నారని చాలామంది చియా సీడ్స్? తినడం అవకాటు చేసుకుంటున్నారు. చియా పుడ్డింగ్, స్మూతీ బౌల్స్, ఓట్స్‌లో కలిపి అందరూ ఒమేగా-3, ఫైబర్, ప్రోటీన్, కాల్షియం అంటూ సంబరపడిపోతున్నారు. చియాలో పోషకాలు ఉండేది నిజమే!

కానీ రోజూ 40-50 గ్రాములు (3-4 టేబుల్ స్పూన్లు) కంటే ఎక్కువ తింటే మీ శరీరం వాటిలోని పోషకాలను శోషించుకోలేదు. మోతాదుకు మించి చియా సీడ్స్ తింటే ఏం జరుగుతుందో తెలుసుకుందాం..

ఒక టేబుల్ స్పూన్ (12 గ్రా) చియా సీడ్స్‌లోనే 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఒకేసారి 50 గ్రాములు తింటే 20 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది. ఇది మన రోజువారీ శరీరానికి అవసరమైన (25-30 గ్రా) మోతాదుని దాటేస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఒక్కసారిగా వెళ్తే పొట్టలో గ్యాస్, ఉబ్బరం, తీవ్రమైన నొప్పి వస్తుంది. నీళ్లు తక్కువ తాగితే చియా సీడ్స్ పొట్టలో ఉన్న నీటిని పీల్చుకుని మలాన్ని గట్టిగా చేస్తాయి. తద్వార మలబద్ధక సమస్య పెరుగుతుంది. నీళ్లు ఎక్కువ తాగితే ఒక్కసారిగా ఫైబర్ ఎక్కువై విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంది.

చియా సీడ్స్‌లో ఒమేగా-3, పొటాషియం ఎక్కువ. బ్లడ్ ప్రెషర్ మందులు వాడేవాళు ఎక్కువ తింటే పొటాషియం లెవెల్ ఒక్కసారిగా పెరిగి హైపర్‌కలీమియా వచ్చే రిస్క్ ఉంటుంది. ఒమేగా-3 ఎక్కువగా ఉండటంతో బ్లడ్ థిన్నర్స్ అయిన వార్ఫరిన్, ఆస్పిరిన్ వాడేవాళ్లకి బ్లీడింగ్ రిస్క్ పెరుగుతుంది.

చియా సీడ్స్ నీళ్లు తాగకుండా పొడిగానే మింగితే 1:10 నిష్పత్తిలో ఉబ్బుతాయి. గొంతులో ఇరుక్కుని శ్వాస ఆడకపోవచ్చు. కొందరిలో చియా సీడ్స్ అలర్జీ ఉంటుంది. నోట్లో దురద, శరీరంపై ర్యాషెస్, శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది.

పెద్దలు రోజుకి 1-2 టేబుల్ స్పూన్లు (15-25 గ్రాములు) మాత్రమే తీసుకుంటే మంచిది. అంతకంటే ఎక్కువ కావాలంటే క్రమంగా పెంచాలి, తప్పకుండా 2-3 లీటర్ల నీళ్లు తాగాలి.

చియా సీడ్స్ మన ఆరోగ్యానికి మంచివే, కానీ 'ఎక్కువ మంచి కూడా చెడు' అన్న సూక్తి దీనికీ వర్తిస్తుంది. మోడరేషన్‌లో తింటే సూపర్‌ఫుడ్ అతిగా తింటే సైడ్ ఎఫెక్ట్స్ ఫుడ్!

## డిసెంబర్ 7న స్మృతి-పలాష్ వివాహం?

భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, బాలీవుడ్ సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్ వివాహం గురించి నెలకొన్న గందరగోళం ఇంకా వీడలేదు. గతంలో నవంబర్ 23న జరగాల్సిన వీరి వివాహం వాయిదా పడింది. అయితే ఇప్పుడు వీరి పెళ్లి డిసెంబర్ 7న జరగబోతోందంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ ఊహాగానాల మధ్య పెళ్లి తేదీ గురించి వస్తున్న వార్తల్లో ఎంత నిజనిజాలను స్మృతి మంధాన సోదరుడు అందించారు.

నవంబర్ 23న జరగాల్సిన స్మృతి-పలాష్ వివాహం వాయిదా పడిన తరువాత, సోషల్ మీడియాలో కొత్త తేదీ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. సోషల్ మీడియాలో కొందరు నెటిజన్లు, సెలబ్రిటీలు, జర్నలిస్టులు వీరి వివాహం డిసెంబర్ 7న జరగబోతోందని, ఈ వేడుకకు కేవలం కొంతమంది సన్నిహిత స్నేహితులు, బంధువులు మాత్రమే హాజరవుతారని పేర్కొంటూ పోస్ట్‌లు పెడుతున్నారు.

ఈ వార్త వైరల్ అవ్వడంతో అభిమానులు స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పలాష్‌ను విమర్శించిన వారు సిగ్గుపడతారంటూ కొందరు పోస్ట్‌లు చేశారు. పెళ్లి వాయిదా పడిన తర్వాత పలాష్ ముచ్చల్ మొదటిసారిగా ఎయిర్‌పోర్టులో కనిపించడం కూడా ఈ వార్తలకు బలం చేకూర్చింది.

డిసెంబర్ 7 వివాహం వార్తలపై స్పందించిన స్మృతి మంధాన సోదరుడు, ఈ పుకార్లకు చెక్ పెట్టారు. స్మృతి సోదరుడు శ్రవణ్ మంధాన, మీడియాతో మాట్లాడుతూ.. "నాకు ఈ పుకార్ల గురించి తెలియదు. నాకు తెలిసినంతవరకు పెళ్లి ఇంకా వాయిదాలోనే ఉంది" అని స్పష్టం చేశారు. ఈ ప్రకటన ద్వారా డిసెంబర్ 7న వివాహం జరగబోతోందనే వార్తల్లో నిజం లేదని స్పష్టమైంది. కుటుంబం నుంచి కొత్త తేదీ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.నవంబర్ 23న జరగాల్సిన వివాహం, ఆ రోజున అనుకోని ఆరోగ్య సమస్యల కారణంగా వాయిదా పడింది. వివాహానికి ముందు హల్దీ, సంగీత్ వంటి వేడుకలను కుటుంబాలు, స్నేహితులు ఆనందంగా జరుపుకున్నారు. అయితే పెళ్లి రోజున స్మృతి తండ్రికి అనారోగ్యం తీవ్రం కావడంతో, వివాహం వాయిదా పడింది. ఆ తర్వాత పలాష్ ముచ్చల్ కూడా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. దీంతో రెండు కుటుంబాలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాయి.

అయితే సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ ఎవరినో మోసం చేస్తున్నట్లు కొన్ని మెసేజ్‌ల స్క్రీన్ షాట్‌లు వైరల్ అయ్యాయి. అందుకే పెళ్లి ఆగిపోయిందని కొందరు ఆరోపించారు. కానీ ఈ వార్తలు అధికారికంగా ధృవీకరణ కాలేదు. రెండు కుటుంబాలు మాత్రం ఆరోగ్య కారణాలనే ప్రధానంగా ప్రస్తావించాయి.



## బీసీసీఐకి కొత్త తలనొప్పి.

టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ సౌతాఫ్రికా పై తొలి వన్డేలో సెంచరీతో అదరగొట్టి ఫామ్‌లోకి వచ్చాడు. రెండో వన్డే కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, కోహ్లీ తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. డిసెంబర్ 24, 2025 నుంచి ప్రారంభం కానున్న దేశీయ క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో తాను పాల్గొనకూడదని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. వాస్తవానికి 16 ఏళ్ల తర్వాత కోహ్లీ ఈ టోర్నీలో ఆడుతాడని అంతకుముందు వార్తలు వచ్చాయి.విరాట్ కోహ్లీ దేశీయ క్రికెట్‌కు సంబంధించి తీసుకున్న వైఖరి ఇప్పుడు బీసీసీఐకి కొత్త సవాల్‌గా మారింది. ఒక ప్రముఖ నివేదిక ప్రకారం.. విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనే మూడ్‌లో లేడు. సాధారణంగా అన్ని ఫార్మాట్‌ల జాతీయ ఆటగాళ్లు దేశీయ క్రికెట్‌లో ఆడటం తప్పనిసరి. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాళ్లు దేశీయ క్రికెట్‌లో పాల్గొనాలని బీసీసీఐ కోరుకుంటోంది. వారి భాగస్వామ్యం యువ ఆటగాళ్లకు ప్రేరణగా నిలుస్తుందని బోర్డు భావిస్తోంది.అయితే, విరాట్ కోహ్లీ నిరాకరించడంతో ఈ టోర్నీలో పాల్గొనడం తప్పనిసరి అనే నిబంధనను బీసీసీఐ ఎలా అమలు చేస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. విరాట్ కోహ్లీకి ప్రత్యేక మినహాయింపు ఇవ్వడానికి బీసీసీఐ ఇష్టపడటం లేదని ఎన్‌డిటివి నివేదిక ద్వారా తెలిసింది. జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో తన భాగస్వామ్యాన్ని ఖరారు చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. రోహిత్ ఆడుతున్నప్పుడు, కేవలం విరాట్ కోహ్లీ ఒక్కరికీ మాత్రమే ప్రత్యేక మినహాయింపు ఇవ్వడం ఇతర ఆటగాళ్లకు, బోర్డు నిబంధనలకు విరుద్ధమని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి.

"విషయం విజయ్ హజారే ట్రోఫీ గురించే. కోహ్లీ అస్సలు ఆడాలనుకోవడం లేదు. రోహిత్ కూడా ఆడుతున్నప్పుడు, ఒకే ఆటగాడికి మినహాయింపు ఎలా ఇవ్వగలం? అప్పుడు ఇతర ఆటగాళ్లకు మనం ఏమి చెప్పాలి? ఆ ఆటగాడు మీ అందరి కంటే భిన్నమైనవా?" అని ఒక అధికారి ప్రశ్నించినట్లు ఆ నివేదికలో ఉంది. విరాట్ కోహ్లీ చాలా సంవత్సరాలుగా దేశీయ వన్డే టోర్నమెంట్లకు దూరంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ చివరగా విజయ్ హజారే ట్రోఫీలో ఆడింది 16 సంవత్సరాల క్రితం 2010లో. 2008 నుంచి 2010 వరకు ఢిల్లీ తరఫున విజయ్ హజారే ట్రోఫీలో 13 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ, 4 సెంచరీలతో సహా మొత్తం 819 పరుగులు చేశాడు. అయితే, గత సంవత్సరం మాత్రం కోహ్లీ రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఒక మ్యాచ్ ఆడి, టెస్ట్ క్రికెట్‌కు తన మద్దతును చూపించాడు. కానీ వన్డే ఫార్మాట్‌కు మాత్రం ఆయన దూరంగానే ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.






Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jaganna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com